

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 23 | జూన్ | 2023 | పేజీలు : 8


## అమరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం



**సూర్యాపేట టౌన్ జూన్ 22 మనం న్యూస్ః** అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... 1969 తొలిదశ ఉద్యమంలో వందలాది ఉద్యమకారులు పోలీసుల కాల్పుల్లో నేలకొరిగారని, అహింసాయుతంగా, శాంతియుత పంథాలో జరిగిన మలిదశ పోరాటంలో ఎంతో మంది యువతి యువకులు, విద్యార్థులు, పౌరులు, ఆత్మబలిదానాలు చేశారని అన్నారు. రు దశాబ్ధాలపాటు తొలి మలిదశల్లో సాగిన ఈ పోరాటం చారిత్రకమైనది, త్యాగపూరితమైనదని, ఉద్యమం పొడగునా ప్రజలు అపూర్వమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, జడ్పీ సీఈఓ సురేష్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనహితం..
# కిషోర్ అభిమతం..!



- అధినేత నుండి ముందస్తు భరోసా..
- అభివృద్ధి మంత్రంతో హాట్రిక్ కొట్టేందుకు సమాయత్తం
- కేటీఆర్ రాకతో తిరుమలగిరిలో మరిన్ని ప్రగతి ఫలాలు
- ఉద్యమ ప్రస్థానం నుండి.. ప్రజల మన్ననతో మరింత ముందుకు పల్లె నిద్రలతో సమస్యలు దూరం..
- చాకచక్యంతో గ్రూప్ రాజకీయాలకు చెక్
- ప్రజల సంక్షేమానికి మరింత భరోసాగా బిఆర్ఎస్ పార్టీ

2 లో



**సూర్యాపేట జూన్ 22 మనం ప్రతినిధిః** అందరం మనుషులమే..... వారిలో కొందరుమాత్రమే పరిణితి చెందిన వారు ఉంటారు..... తనను నమ్మిన ప్రజల కోసం..... ఆ ప్రాంత అభివృద్ధి కోసం...... అనుక్షణం పరితపిస్తునే...... నలుగురి నోట మంచి తనాన్ని..... మానవత్వాన్ని పంచుకుంటు..... జనం కోసం జీవనం సాగిస్తుంటారు..... సమాజమే దేవాలయం...... ప్రజలే దేవుళ్లు.... అనే సుక్తితో అనుక్షణం భావిస్తు తన మనుగడను నిత్యం జనంలో సాగిస్తువస్తుంటారు....

# సివిల్ సప్లయి అధికారుల డ్రామా..!

- రేషన్ గుట్టు ఎటు తేల్చకుండా చేతులు దులుపుకుండ్రు..!
- రైస్ మిల్లులో రేషన్ స్టాక్ గుర్తింపు..!
- నిర్ధారణకు టెస్ట్‌ల పేరిట వ్యాపారులను రక్షించే ప్రయత్నం
- ఫార్మాలిటీ పేరిట మభ్య పెట్టే ప్రయత్నం
- అధికారులు తీరుపై పలువురు విస్మయం..!
- పీడీఎస్ బియ్యం ఇన్ఫర్మేషన్ లీక్‌పై స్టాఫ్‌ను ఆరా తీసిన వ్యాపారులు..!

**మిర్యాలగూడ, జూన్ 22 (మనం న్యూస్):**
మిర్యాలగూడ, హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి నేరేడుచర్ల మండలం ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా రేషన్ బియ్యం సేకరించి అదే ఏరియాలోని రామాపురం, పాలకీడు,ఇతర అనుకూల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున డంప్ చేసి రవాణాకు అనుకూల సమయంలో రాత్రి పగలు తేడా లేకుండా మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద గల ఓ రైస్ మిల్లుకు తరలిస్తున్నారు.రేషన్ దందానే ఉపాధిగా మార్చుకున్న దళారుల కనుసన్నల్లో గత కొంతకాలంగా గూడూరు వద్ద గల రైస్ మిల్లు కేంద్రంగా రేషన్ మాఫియా సాగుతోంది.టాటా ట్రాలీలు, డీసీఎం వెహికల్స్ లో టన్నుల కొద్ది పీడీఎస్ బియ్యం ఇక్కడి మిల్లుకు తరలించి డంప్ చేసి,సీఎంఆర్ కోటాను భర్తీ చేయడం పరిపాటిగా మారింది.గడిచిన మూడు నెలలుగా ఇక్కడి రైస్ మిల్లుకు సుమారు 89 టన్నుల పీడీఎస్ బియ్యం రవాణ చేశారంటే దందా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.ఈ నేపథ్యంలో గడిచిన నాలుగు రోజుల క్రితం సుమారు 30 టన్నుల రేషన్ బియ్యం స్టాక్ ను ఇక్కడి మిల్లులో డంప్ చేశారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 21వ తేదీన స్థానిక సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లులో తనిఖీకి వెళ్లిండ్రు. అయితే వివిధ రంగుల్లో ఉన్న (25,50) కేజీల బస్తాల్లో నిల్వ చేసిన బియ్యం శాంపిల్స్ తీసి పరిశీలించిన అధికారులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు.తనిఖీల ప్రారంభంలో మొదట ఈ స్టాక్ ఎందుకు డంప్ చేసిండ్రని అందుకు సంబంధించిన బిల్లులను,రికార్డులను చూపాలని సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లర్లను అడిగిన ప్రశ్నకు వారి నుంచి సరైన సమాధానం రాలేదు.ఈ నేపథ్యంలో వివిధ రంగుల్లో ఉన్న బస్తాల్లో పురుగులు పట్టిన రేషన్ బియ్యం ఎక్కడివి ప్రభుత్వం ఇచ్చిన ప్యాడీ ఎంత మీరు రిటర్న్ ఇచ్చినదెంత తక్షణమే శాఖ పై ఆఫీసర్ల కు సమాచారం ఇచ్చి శాంపిల్స్ టెస్ట్ చేపించి అక్రమ పీడీఎస్ స్టాక్ వివరాల గుట్టును రాబట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన లోకల్ సివిల్ సప్లై అధికారులు,మిల్లులో ఉన్న పీడీఎస్ బియ్యం స్టాక్ బయట నుంచి వెచ్చిందే అన్నట్లు ఎలా గుర్తించాలి, సీసీ కెమెరాలు కూడా లేవు, సీఎంఆర్ భర్తీకి ప్రభుత్వం ఇచ్చిన వడ్లలో ఉన్న బియ్యం స్టాకే కావచ్చు గా అంటూ మీకేమైనా ఫార్మాలిటీని సెట్ చేయాల్నా అంటూ అధికారులే మధ్య వర్తులుగా వ్యవహరించి,అక్రమ పీడీఎస్ బియ్యం వ్యాపారులను రక్షించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమైంది.అధికారులు స్వయంగా నిఘా వేసి తనిఖీలు చేసి రేషన్ బియ్యం పట్టుకుని రేషన్ దందాకు అడ్డుకట్ట వేయాల్సిన తరుణంలో పీడీఎస్ బియ్యం స్టాక్ ఉందని సమాచారం ఇచ్చినప్పటికీ మొక్కుబడిగా తనికీలు చేసి చివరకు ఏమి తేల్చకుండా చేతులు దులుపుకున్న తీరుతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తుండ్రు.ఇప్పటికైన అధికారులు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

**పీడీఎస్ బస్తాల్లో... వేస్టేజ్ బియ్యం బస్తాలు మిక్సింగ్..!**

రైస్ మిల్లులో డంప్ చేసిన పీడీఎస్ బియ్యం .. బస్తాల్లో మిల్లుకు సంబంధించిన వేస్టేజ్ బియ్యం బస్తాలను మిక్సింగ్ చెసినట్లు సమాచారం.వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా సేకరించి డంప్ చేసిన పీడీఎస్ బియ్యం స్టాక్ ఈ మిల్లులోనిదే అని నమ్మించేందుకు సదరు వ్యాపారులు.ఈ తతంగం...

**వివరాలు 2లో...**

## సిఎల్పీ నేత భట్టీ విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి



**కేతేపల్లి జూన్ 22, (మనం న్యూస్):**
నల్గొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి వడదెబ్బ కారణంగా అనారోగ్యానికి గురై,విశ్రాంతి తీసుకుంటున్న సీఎల్పీ నేత భట్టీ విక్రమార్కను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.అనంతరం భట్టి తో ప్రత్యేకంగా సమావేశం అయినా పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరిక,ఖమ్మం సభాలపై చర్చించినట్లు సమాచారం.ఈ సందర్భంగా పొంగులేటి మీడియా తో మాట్లాడుతూ...కేసిఆర్ మోసపూరిత మాటలకు చమరగీతం పాడవలసిన అవసరం దగ్గరలోనే ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క సామాజిక వర్గానికి న్యాయం చేయలేదు అని,వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ కి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని తెలిపారు.కేసిఆర్ ను గద్దె దించి,ఇంటికి పంపుడే మా లక్ష్యం.దీని కొరకు అందరం కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు.అనంతరం భట్టి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి సిద్ధంగా ఉన్న పొంగులేటికి మరియు అనుచరులకు సిఎల్పీ పక్షాన స్వాగతిస్తూ,శుభాకాంక్షలు తెలిపారు.పొంగులేటి చేరిక సభా రాహుల్ గాంధీ తో భేటీ అనంతరం నిర్ణయిస్తాము అని, పనితీరు ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడమే మా లక్ష్యం అని తెలిపారు.భట్టీని పరామర్శించిన వారిలో పిడమర్తి రవి మరియు ఇతర నాయకులు ఉన్నారు.

# జనహితం.... కిషోర్ అభిమతం..!





(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో....... నేను సైతం అంటు గళం విప్పి...... కదం తొక్కిన ఒక కణం ఆనాడు తుంగతుర్తి పాలిట ..... మణి దీపమై ప్రజ్వలిస్తు..... నేడు వట వృక్షంగా....... మారింది..... తెలంగాణ రాష్ట్రం దినదినా ప్రవర్తన మానంగా అభివృద్ధి చూపుతున్న ఈ దశాబ్ధి కాలంలో ఈ నియోజకవర్గ(తుంగతుర్తి) రూపురేఖలు ఊహించని దిశగా మారిపోయాయి...... దీని వెనుక పాలకుల కృషి మెండుగా ఉంది..... తొండలు నడియాడే ఈ ప్రాంతంలో..... నేడు జల సిరసులు కలియాడుతుంటే...... అది రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పుణ్యఫలవెూ...... జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి..... స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అందించిన...... అందిస్తున్న నిత్య అభివృద్ధిని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఎన్నటికి మర్చిపోవడం సాధ్యం కాదేమో మరి...... ఎందుకంటే తెలంగాణ సాయుధ పోరాట గడ్డెన తుంగతుర్తి గత పాలనలో అన్ని విధాలుగా వెనుక పడిపోయిందనటంలో సందేహంలేదు..... నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి...... ఉద్యమ నాయకుడే నియోజకవర్గ శాసనసభ్యుడుగా ప్రజల ఆశీస్సులతో ఎన్నిక కావడం అధికూడా రెండు పర్యాయాలు విజయం సాధించడం అసాధారణమైన విషయమేమికాదు..... యువకునిగా తుంగతుర్తి నియోజకవర్గంలో తొలిసారి 2014లో ఎన్నికైన సందర్భంలో స్థానికుడు కాదనే సాకుతో అభివృద్ధిచేయడని అన్న వారే నేడు ఇక్కడి అభివృద్ధిని చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారంటే...... ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న నిబద్ధత ఎంటో అర్థం అవుతుంది..... ఎవరిపై నమ్మకం పెట్టుకోకుండా ఎన్నికైన సంవత్సరంలోపే...... పల్లె నిద్ర పేరుతో తుంగతుర్తి నియోజవర్గంలో 43 గ్రామాలు తిరిగి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు, బాధలు, గ్రామ సమస్యలపై స్వయంగా అవగాహన పెంచుకున్నాడు.... దీనికి తోడు నాటి ప్రభుత్వాల అలసత్వంతో పూడిక తీసిన కాలువలు చెట్లమయమై పోవడంతో...... ఆ ప్రాంత రైతులు పడుతున్న ఇబ్బందులకు శాస్వత పరిష్కారం కోసం కాళేశ్వర జలాలతో బీడు భూములుగాఉన్న పంటపోలాలు, మార్చి అధనంగా 50వేల ఎకరాల సాగు విస్తీర్ణం సెగ్మెంట్‌లో పెరిగింది...... దీంతో అన్నదాత కళ్లల్లో ఆనందానికి అవదులులేవు...... ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ. 1955.71 కోట్ల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ద్వారా రూ. 3446.96 కోట్ల పనులను చేపట్టి, నియోజకవర్గంలో 5402.67 కోట్లతో అభివృద్ధి సంక్షేమానికే నిధులు కేటాయించడంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ అధిష్టానం నుండి తీసుకురావడంలో సక్సెస్ అయ్యారని అంకెలను చూస్తే ఇట్టే అర్థం అవుతుంది..... నాడు హత్య రాజకీయాలతో అట్టుడికి పోయిన ప్రాంతం నేడు ప్రశాంతమైన వాతవరణంలో ఉన్నదని పాత తరం నాయకులు గర్వంగా చెబుతున్నారు...... సుజ లాం, సుఫలాం మలయజ సీతలాం అన్నట్లుగా నియోజకవర్గం అంతా సుభిక్ష పాలనలో సిరిసంపదలతో తులతూగుతుంది.... ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలు పేదల సంక్షేమానికి, పూర్తి స్థాయి ప్రయోజనం చేకూర్చగలిగితే నియోజకవర్గంలో ఆశించిన ఫలితాలు వంద శాతం మెరుగుపడ తాయి అనటంలో సందేహంలేదు.......

### నియోజకవర్గంలో అభివృద్ధి వివరాలు......

| | |
|---|---|
| రూ.365.39 కోట్లు | |
| నీటి సరఫరా విభాగం 570 పనులకు– | రూ.115.96 |
| ఇరిగేషన్, మిషన్ కాకతీయ 478 పనులకు– | రూ.320.43 |
| రోడ్లు, భవనాలు 33 పనులకు– | రూ.231.99 |
| రైతువేదికలు 28 నిర్మాణాలకు గాను– | రూ.616.00 |
| వైకుంతదామాలు 154– | రూ.32.94 |
| 154 పల్లె పకృతి వనాలకు– | రూ.924.00 |
| పించన్లు 49130 మందికి– | రూ.947.38 |
| కళ్యాణ లక్ష్మీ 10374 మందికి– | రూ.100.34 |
| కేసిఆర్ కిట్స్ 8245 మందికి– | రూ.12.84 |
| ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధి పొందిన 2642 మందికి– | రూ.4.75 |
| రైతుబంధు 93929 మందికి గాను– | రూ.47. 97 |
| గొర్రెల పంపిణి లబ్ధిదారులు 8466 మందికి– | రూ.105.82 |
| చేప పిల్లలు 125894 పంపిణిలో | రూ.1.72 |
| ఎస్టీ కార్పోరేషన్ నిధులు 358 మందికి– | రూ.7.25 |
| ఎస్సీ కార్పోరేషన్ నిధులు 1425 మందికి– | రూ.15.74 |
| బిసి కార్పోరేషన్ 642 మందికి– | రూ.7.87 |
| మైనార్టీ కార్పోరేషన్ 17 మందికి– | రూ.29.00 |
| బతుకమ్మ చీరెలు 50 మంది మహిళలకు గాను– | రూ.175.00 |
| విద్యుత్ రంగంలో (8)33/11, కేవి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం– | రూ.16.00 |
| విద్యుత్ రంగం (2)133కేవి సబ్ స్టేషన్‌కు– | రూ.80.00 |
| తుంగతుర్తి వంద పడకల ఆసుపత్రి– | రూ.44.00 |
| కేజివిబి రెండు పాఠశాల నిర్మాణానికి | రూ.7.50 |
| ఆరు రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు, ఇందులో రెండు జూనియర్ కళాశాలలుగా మార్చడంజరిగింది. | |
| వ్యవసాయ యాంత్రిక పనిముట్ల పంపిణి– | రూ.6.59 కోట్లు |
| సూర్యాపేట జనగాం నూతన రహదారికి– | రూ.244.00 |
| 365 జాతీయ రహదారి నిర్మాణం– | రూ.202.00 |
| తారమతిపేట నుండి భద్రాచలం వరకు రహదారి– | రూ.201.00 |
| మత్స్యకార్మికుల భవనాలు– | రూ.60.00 లక్షలు |
| నూతన మున్సిపాలిటీలు మోత్కుర్, తిరుమలగిరి అభివృద్ధికి– | రూ.40.00 కోట్లు |
| అర్వపల్లి లక్ష్మీయోగానంద స్వామి దేవాలయ అభివృద్ధికి– | రూ.5.00 |
| బంజార భనవాలకు– | రూ.1.00 కోటి |
| ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి– | రూ.5.75కోట్లు |
| తుంగతుర్తి అంబేద్కర్ భవన్‌కు– | రూ.1.00 |
| దళిత బంధు 2407 మంది కుటుంబాలకు– | రూ.240.00 కోట్లు |
| సమభావన సంఘం సభ్యులు 23626 మందికిగాను– | రూ.521.31 |






## సవిల్ సప్లయి అధికారుల డ్రామా..!

(మొదటి పేజీ తరువాయి)

.. నిర్వహించినట్లు తెలుస్తోంది.ఈనెల 21వ తేదీన సివిల్ సప్లై శాఖ అధికారులు తనిఖీ చేపట్టి పీడీ ఎస్ బియ్యం అనీ గుర్తించిన మరుసటి రోజే... వ్యాపారులు తప్పించుకునే ప్రయత్నం చేయడం విశేషం.కాగా గత కొన్ని నెలలుగా ఇక్కడి గూడూరు వద్ద గల రైస్ మిల్లుకు క్రమం తప్పకుండా ట్రాలీ ఆటోలు, డీసీఎం వెహికిల్స్ లో రేషన్ స్టాక్ దిగుమతి అవుతుండగా ఆ విషయాలన్నీ వీడియో, ఫోటో ఆధారాలతో ఇన్ఫర్మేషన్ బయటకి లీక్ కావటం పై స్టాఫ్ ను ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పీడీఎస్ బియ్యం స్టాక్ బయట నుంచి మిల్లుకు వచ్చింది కాకపోతే అధికారులు తనిఖీలకు వచ్చిన మరుక్షణమే... వాటిలో మిల్లుకు చెందిన వేస్టేజ్ బియ్యం బస్తాలను ఎందుకు కలిపి భద్ర పర్చారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేషన్ అక్రమ రవాణా పై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## ఓటర్ జాబితాలో అవకతవకలను సరిచేయాలి

### రాబోయే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు



**కోదాడ, జూన్ 22 (మనం న్యూస్) :** ఓటర్ లిస్టులో నెలకొన్న అవకతవకలను సవరించి రాబోయే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు,రాష్ట్ర మాజీ కార్యదర్శి కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం లు అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పట్టణా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ శర్మకు తెదేపా శ్రేణులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించడంతోపాటు పట్టణాల్లో ఉంటూ గ్రామాల్లో ఓటు ఉన్న వారికి గ్రామాల్లో ఉంటూ పట్టణాల్లో ఓటు ఉన్న వారిని గుర్తించి జాబితా నుండి తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.బూత్ స్థాయిలో బిఎల్ఓ లను ఇంటింటికి సర్వే చేయించి ఒక పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ,మాజీ రైతు సంఘం అధ్యక్షుడు ఉన్న హనుమంతరావు,రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ నాగరాజు,అనంతగిరి మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సమదేవ్,కోదాడ రేవంత్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు పుల్లారావు,ముంద్రారవి,సజ్జారామెహన్ రావు, కొత్తారాంబాబు,బొర్రా హనుమంతరావు, వనపర్తి నాగేశ్వరావు,షేక్ బాబా,రమేష్,మన్నె శ్రీరామ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించిన చైర్ పర్సన్



**నాగార్జునసాగర్, జూన్ 22 (మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లో అమరవీరుల స్తూపనికి నివాళులు అర్పించిన నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనూష శరత్ రెడ్డి మల్లి దశ ఉద్యమకారుడు హిరేకర్ రమేష్ జి ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మన్ కర్న అనుష శరత్ రెడ్డి వైస్ చైర్మన్ మంద రఘువీర్ (బిన్నీ) కౌన్సిలర్స్ రామక్రిష్ణ, శిరిషా మోహన్నాయక్ అదాసు నాగరాణి విక్రం మంగ్త నాయక్ కమిష్నర్ రవిందర్ రెడ్డీ పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత చంద్రశేఖర శాస్త్రికి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నగేష్



**ఆత్మకూరు(ఎం), జూన్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శ్రీ త్రినయన సాంస్కృతిక కళా నిలయం హైదరాబాద్ వారు తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా విశేష సేవలు అందించిన వేద పండితులకు, జ్యోతిష్య పండితులకు వాస్తు పండితులకు, సంగీత కళాకారులకు నంది పురస్కారం విశేష సన్మానం మంగళ వారం నాడు నిర్వహించగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం ఆత్మకూరు గ్రామ సాయి బాబా దేవాలయం అర్చకులు చంద్రశేఖర శాస్త్రికి మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి మరియు సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది పురస్కారం విశేష సన్మానం దక్కడం సంతోషంగా ఉందని, వారు గత కొన్ని సంవత్సరాలుగా సాయి బాబా దేవాలయం లోని సాయిబాబా కు మరియు భక్తులకు చేసిన పూజా సేవలకు ఫలితమే ఈ గొప్ప పురస్కారం దక్కింది అని వారికి ఇలాంటి మరెన్నో పురస్కార సన్మానాలు జరగాలని కోరుకుంటున్నట్లు స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పురస్కార గ్రహీత చంద్రశేఖర శాస్త్రికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, శివాజీ యూత్ అధ్యక్షులు కోరే మల్లేశం, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగాని కిరణ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## అమరుడు శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

### ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్



**మునుగోడు, జూన్ 22 (మనం న్యూస్) :** అమరవీరుడు శ్రీకాంతాచారి ఒక్క నిప్పు రవ్వతో కోట్లాదిమంది గుండెల్లో తెలంగాణ విప్లవాన్ని రగిలించిండని మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలోని ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది తమ ప్రాణాలను బలి చేసి తెలంగాణ నాదాన్ని నినాదాన్ని వినిపించారన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. నేడు అట్లాంటి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. మండల అభివృద్ధి అధికారి ఆర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులు సకలజనుల సమ్మె, పెన్ను డౌన్ లాంటి ఎన్నో కార్యక్రమాలను చేశామన్నారు. రాష్ట్ర సాధనలో విద్యార్థుల పోరాటం అలుపెరగని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కుంభం సుమలత రెడ్డి, ఏపీఎం శ్రీదేవి ,మండల వైద్యాధికారి డాక్టర్ అజర్ మహమ్మద్, డాక్టర్ మాధురి, సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటిసి చెరుకు కృష్ణయ్య, ఏపీఓ శ్రీనయ్య, నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, ఈద శరత్ బాబు, వనం యాదయ్య పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ కట్ట మరమ్మతులు పూర్తిచేయాలి

### తక్షణమే సాగునీరు విడుదల చేయాలి



**అనంతగిరి,జూన్ 22(మనం న్యూస్):** మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అనంతగిరి మండలం బిఎస్పి అధ్యక్షుడు నూకల గోపాలస్వామి యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం సాగర్ ఎడమ కాలువకు పడిన గండి వల్ల హాలియా ప్రాంత రైతులు చాలా వరకు నష్టపోయారని ఈ సంవత్సరం కూడా అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బలహీనంగా ఉన్న కాల్వ కట్టలను కాల్వ లైనింగ్ ను వెంటనే పటిష్ట పరిచి,జూలై మొదటి వారం కల్లా ఎడమ కాలువ పరిధిలోని రైతులకు నీరు అందించాలని,వర్షాలు ప్రారంభమై ప్రాజెక్టు నిండే సమయానికి కాల్వకు మరమ్మత్తులు చేస్తే ఏం ప్రయోజనం అని వారు ఆరోపించారు.అదేవిధంగా రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వాలు జోలపాటలతో రైతుల్ని మభ్యపెడుతున్నాయి అని,అలుపెరుగని శ్రామికుల్లా రైతులు బ్రతుకు పోరు చేస్తూ,జాతికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిని బిచ్చగాళ్ళలా చేస్తున్నాయి అని,ప్రభుత్వం అందించే రాయితీలు రుణమాఫీలు రైతుబంధులు స్వయంగా వ్యవసాయం చేయకుండా ఉన్న భూకామందులకే లభిస్తున్నాయని ప్రభుత్వానికి కూడా తెలుసు,కానీ కౌలు రైతుల సమస్యల పట్ల ఏ మాత్రం ప్రభుత్వం దృష్టి సారించకపోవడం శోచనీయమని వారు వాపోయా.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కరిష ఉపేందర్,రఘు,సతీష్,వినోద్,వెంకటేష్,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధన పోరాట అమరవీరులకు ఘన నివాళి



**భువనగిరి, జూన్ 22 (మనం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టరు పమేలా సత్పథి, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు డి శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు నివాళులు అర్పించారు.

## అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం




**---మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘరెడ్డి**

**మోత్కూర్, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయములో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా పురపాలక సంఘ కార్యాలయము ఎదుట ఏర్పాటు చేసిన అమవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరులకు 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అని కొనియాడారు . ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ గారు వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య గారు, వార్డు కోన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూర్, జూన్ 22 (మనం న్యూస్) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ. భీమనబోయిన మనోజ్ కుమార్ తండ్రి చిన్న కొమురయ్య కుటుంబానికి గురువారం ఎంపీపీ రచ్చ.కల్పన లక్ష్మి నరసింహారెడ్డి, ఐదు వేల రూపాయలు ఆర్థిక చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డం రజిత రాజిరెడ్డి ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మల్లయ్య ,సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల .వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సూరారం. యాదగిరి,జినుకల.మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల .లింగయ్య, బోయిన చిన్న కొమురయ్య, పాముసుగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల సంస్మరణ




**మేళ్లచెరువు, జూన్ 22 (మనం న్యూస్ ):** మేళ్లచెరువు మండల పరిషత్ కార్యాలయం నందు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సీ ఎం కప్పు జిల్లా స్థాయి పోటీలలో మండల నికి రెండవ బహుమతి మరియు బాస్కెట్ బాలు లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామాపురం విద్యార్థి విద్యార్థులను మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను వివిధ పాఠశాలల క్రఉఖీ లను సత్కరించి వారికి మెమొంటోను అందజేసిన మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ ఈ కార్యక్రమంలో జడ్పిటిసిపద్మ గోవింద రెడ్డి వైస్ ఎంపీపీ గాయం గోపిరెడ్డి ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ గారు ఎం ఈ ఓ సైదా నాయక్ ఎంపీటీసీ లు వెంకటరెడ్డి, రామకృష్ణ బొమ్మకంటి కొండలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**సూర్యాపేట టౌన్ జూన్ 22 మనం న్యూస్:**
స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోక పోవడమే కాకుండా వారి ఆశాయాలను అణగతొక్కి, వారి త్యాగాల పునాదిపై అందలమెక్కి, తెలంగాణ రాష్ట్రాన్ని తమ స్వంత జాగీరుగా చేసుకుని దోచుకుంది కల్వకుంట్ల కుటుంబమని, రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతామని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో సిఎం కేసిఆర్ పది తలల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తు సొంత పార్టీ ప్రచారం చేసుకుంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్ట్‌లు చేయడం తగదు**

బిఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తీరుకు వ్యతిరేకంగా టిపిసిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలుపుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిని అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడం తగదని ఆ పార్టీ పిఏసిఎస్ డైరెక్టర్ నాయకులు గట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం పార్టీ పిలుపు మేరకు వాణిజ్యభవన్‌లో ముఖ్యమంత్రికేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల గోపాల్‌రెడ్డి, సైదిరెడ్డి, రవి, నామ ప్రవీణ్, స్వామి, ఫారుక్, దేవేందర్, ఆనంద్, లక్ష్మీనారాయణ, రాజేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ నూతన కమిటీ ఏర్పాటు

**సూర్యాపేట టౌన్ జూన్ 22 మనం న్యూస్:**
పట్టణలోని గాంధీ పార్క్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ గురువారం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కంకణబద్దులమై ఉంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గాడిపల్లి పరమేశ్వర్‌లు హాజరైన సభకు అధ్యక్షత నల్లగొండ జిల్లా కన్వీనర్ కట్ట శ్రీనివాస్ నిర్వహించారు. కమిటీ సభ్యులుగా సూర్యాపేట జిల్లా అధ్యక్షుడుగా పాముల జనార్ధన్(పెన్‌పహడ్), జిల్లా ప్రధాన కార్యదర్శి కస్పరాజ్ రమేష్(సూర్యాపేట), ఉపాధ్యక్షుడుగా నిరుడు ఆశోక్(ఆత్మకూర్), కొండ కిరణ్(పెన్‌పహడ్), ప్రచార కార్యదర్శి ఎడ్ల వేణుధర్( పెన్‌పహాడ్), సంయూక్త కార్యదర్శి పుట్టబంతి న రసింహరావు, వెంకన్నలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ అధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**నకిరేకల్, జూన్ 22,(మనం న్యూస్):**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ, పార్టీ ప్రచారం చేస్తోంది.ఇందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య మరియు రాష్ట్ర నాయకుడు వేదాస్ శ్రీధర్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు నకిరేకల్ సెంటర్ లో కేసిఆర్ దిష్టిబోమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గునగంటీ రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షడు కొత్తపల్లి సైదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సమ్మెట నాగరాజు,శ్రీను, కొత్తపల్లి ఎల్లయ్య,పందుల నాగయ్య, మాచర్ల బాబురావు,జిల్లా నాగరాజు,కందుల రవి,శివ, సైదులు,జిల్లా చంద్ర వర్ధన్, జిల్లా రమేష్,సురేంద్రరావు, ఎల్లేష్,ప్రమోద్,



మహేష్,సురేష్,అవినాష్,రవి,సోము, వీరు,లక్ష్మణ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులు

**మోత్కూర్, జూన్ 22(మనం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినం సందర్భంగా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబ్ రెడ్డి ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి జెడ్పిటిసి కోరుపల్లి శారద సంతోష్ రెడ్డి గ్రామ సర్పంచ్ పేలాపూడి మధు గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి సైదులు ఉపసర్పంచ్ కప్ప వెంకన్న మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత జిల్లా నాయకులు పేలపుడి సత్యనారాయణ చౌదరి సింగిల్ విండో వైస్ చైర్మన్ వేలపూడి వెంకన్న సింగల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మణ్ బీసీ సెల్ అధ్యక్షులు పానుగుల విష్ణుమూర్తి కప్ప మల్లేష్ మల్లం సైదులు దెందే యాదగిరి బండరామ నరసయ్య చామకూర



వీరస్వామి బోయపల్లి రాధిక జానమ్మ రైతుబంధు సమితి సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమరుల చేసిన త్యాగం మరువలేనిది



**సూర్యాపేట టౌన్ జూన్ 22 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అమరులు చేసిన త్యాగం మరువలేనిదని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాజ్యాంగబద్దమైన సమానత్వ విలువల కోసం జరిగిన మహత్తర పోరాటంలో అమరులు ఐన ఉద్యమకారుల పోరాటం చిరస్మరనీయమని అన్నారు. అనంతరం అమరుల ఆత్మశాంతికి 2 నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజులరెడ్డి, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్, వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవిలలో ప్రపంచంలోనే నెంబర్‌వన్



**సూర్యాపేట టౌన్‌జూన్ 22 మనం న్యూస్:** ప్రపంచంలోనే డిజిటల్ లావాదేవిలలో భారతదేశం నెంబర్‌వన్‌గా నిలిచిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణి చేయడం జరిగిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మూడుకోట్ల మంది పేద కుటుంబాలకు పక్కా ఇళ్లను నిర్మించారని, ఈ శ్రామ్ పథకం ద్వారా అసంఘటిత కార్మికులకు రూ.2 లక్షల ఉచిత బీమా ఇస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని తప్పక గెలిపించాలని, ఇంటింటికి తిరిగి భాజాపా చేసిన అభివృద్ధి పథకాల కర పత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిగంటి వీరేంద్ర, అబిద్, సుశీంధర్‌రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**సూర్యాపేట టౌన్ జూన్ 22 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గురువారం చేపట్టిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలికి స్థానిక 45వ వార్డు లోని జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ పార్టీ శ్రేణులతో కలిసి బైక్‌లపై బయలు దేరారు. ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ గండూరి పావని పార్టీ జెండాను ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాలయ్య, బిక్షం, నాగరాజు, సతీష్, వెంకట్‌రెడ్డి పాల్గొనారు

# తెలంగాణ అమరుల త్యాగాలు మరువలేనివి

**– ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు**





**హుజూర్‌నగర్ ,జూన్22,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమ సమయంలో అమరులు చేసిన పోరాటం, ప్రాణాత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరువరని పట్టణ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావులు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమరుల దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని అమరుల శాంతిస్తూపం వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు , ఉద్యమకారులు, అధికారులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గుంజా భవాని, చిలకబత్తిన సౌజన్య, దొంగరి మంగమ్మ, సతీష్, గంగ రాజు, గాయత్రిభాస్కర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, సీనియర్ నాయకులు డా. కేవిఎల్ఎన్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, నాయకులు బెల్లంకొండ అమర్, యడ్ల విజయ్, సోమగాని ప్రదీప్ పాల్గొన్నారు.

# గిడ్డంగులలో ధాన్యం నిల్వ జాగ్రత్తలపై అవగాహణ



**గరిడేపల్లి,జూన్22,మనంన్యూస్:** మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం డబ్ల్యూడీఆర్ఏ(వేర్‌హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ అథారిటీ), ఎన్‌డబ్ల్యూర్(నెగోషియబుల్ వేర్ హౌస్)లపై రైతులు, వ్యాపారులు, పప్పుమిల్ యజమానులకు అవగాహణ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మరియాదాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్‌హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటీ, దాని ద్వారా రైతులు ఎలా లబ్ధి పొందొచ్చు అనే విషయాలు, పొలంలోఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలిపారు. ఈసందర్భంగా కేవికే ఇంఛార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లవకుమార్ మాట్లాడుతూ.... రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లుయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10నుండి 30శాతం ధాన్యం చీడపురుగులు, ఎలుకలు వల్ల నష్టం వాటిల్లుతుందన్నారు. ధాన్యం నిల్వపై ప్రతిఒక్కరూ సరైన అవగాహణ కలిగి ఉండాలని నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బాగ్‌ల ఉపయోగాల గురించి తె లిపారు. ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్‌హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని, ఆ రిసిప్ట్ ద్వారా గోదాంలో నిలువ చేసుకోవడమే కాకుండా నిల్వచేసిన ధాన్యానికి లోన్‌తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రిజనల్‌మేనేజర్ అరుణ్‌కుమార్, డా. ఆదర్శ్, నరేష్, కిరన్, సుగంధి, మాదురి, ప్రవీన్, రైతులు పాల్గొన్నారు.

# అమరుల సంస్మరణ వేడుకలు

**భువనగిరి, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి గౌరవించి ఆదుకున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. తొలుత కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆత్మలకు శాంతి కలిగేలా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సన్మానించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో దశలలో ఉద్యమాలు జరిగాయని, రాష్ట్ర సాధనలో ఎందరో అమరులయ్యారని, తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి అమరుల కుటుంబాలను ఆదుకుని గౌరవించారని అన్నారు. జిల్లాకు చెందిన 33 అమరుల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని అన్నారు. మరలి దశ తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతా చారిది మొదటి త్యాగమని, మన జిల్లాకు చెందిన వారని అన్నారు. కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ 2014 తర్వాత తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ఈనెల 2 నుండి 22 వరకు ఊరూరా, వాడవాడలా అందరికి తెలియపరుస్తూ సంబరాలు జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా అమరుల కుటుంబాలను సన్మానించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరులు ఎండ్లపల్లి దయాకర్ రెడ్డి, బానోతు ధారాసింగ్, కావడి కృష్ణ, బోస్కు అనిల్, సయ్యద్ మహబూబ్ అలీ, గుంటి సతీష్, భానుప్రసాద్, ఓరుగంటి వేణు, మోతె రాంరెడ్డి, గంధమళ్ల రాములు, బానోతు లక్పతి, ధరావత్ సుధాకర్, తోడేటి కైలాసం, దార ఏట స్వామి, శ్రీమతి కోల ధనమ్మ, తుంగ శ్రీనివాస్, కన్నెబోయిన మల్లేశ్, గంధమళ్ల సురేందర్, సుర్వి శివకుమార్, బాతరాజు వినేశ్, బోయ శ్రీధర్, షేక్ అన్వర్ పాషా, జువ్వి భిక్షపతి, పల్సం లోకేష్, వరాల పాండు, భద్రి రాములు, కోడెం చంద్రమౌళి, పెదకంటి వీరాచారి, బొడిగె కుమార్, కూనూర్ శేఖర్ కుటుంబ సభ్యులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనంలో తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ప్రజా ప్రతినిధులు స్వయంగా వడ్డించారు.




## నవోదయ ఫలితాలలో గ్రీన్‌వుడ్ విద్యార్థుల విజయభేరి

**హుజూర్‌నగర్,జూన్22,మనంన్యూస్:** పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులుబుధవారం విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ తుమ్మ సరితమర్రెడ్డి విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ.... గ్రీన్‌వుడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం తరగతి పాఠ్యాంశాలతో పాటుగా నవోదయ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ ఇచ్చిన మొదటి సంవత్సరంలోనే ఇద్దరు విద్యార్థులు సీటు సాధించారని తెలిపారు. 2023-24 నవోదయ ఫలితాలలో సీట్లు సాధించిన సుహాన్‌రెడ్డి, ఐతగాని నందనలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కృష్ణరావు, ప్రిన్సిపల్

## ఇంటింటికి బీజేపి కార్యక్రమం




**ఆత్మకూర్ (ఎం), జూన్ 22 ,(మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కూరెళ్ల గ్రామంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేపి బూత్ అద్యక్షులు ఏర్పాటు చేసిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్ ఇంటింటికి బి.జె.పి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 9 సంవత్సరాల్లో ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదగని శ్రీహరి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, బూత్ అద్యక్షులు నార్కట్ ల్లి సహదేవ్, బోయిని నాగరాజు, కప్పల బాలరాజు, మారుపాక నర్సయ్య, సీనియర్ నాయకులు బూరుగు శంకరయ్య, బూరుగు నర్సయ్య, కడం నవీన్, బోయిన్ శీను, ఎరుకల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్




**చింతపల్లి జూన్ 22(మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్ల సందర్భంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్ ఎద్దేవా చేశారు.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన దశాబ్ధి పేరుతో పిలుపుపిలుపుతో దేవరకొండలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు.ఈ మేరకుఆర్డీవోకే వినతి పత్రం అందజేశారు.ఈ ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్‌పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి, సీనియర్ నాయకులు సీరాజ్‌ఖాన్, కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ సంజీవ రెడ్డి, మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, ఎల్లయ్య, రాజేష్ రెడ్డి, నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యునుస్,పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటయ్య, వైస్ ఎంపీపీ యాదయ్యగౌడ్, కాసార్ల వెంకటేశ్వర్లు, కార్యరానిర్వహణాధ్యక్షుడు పాపనాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

- దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం ఖర్చు
- కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి



**హుజూర్‌నగర్,జూన్22,మనంన్యూస్‌:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తూ పార్టీ ప్రచారం చేస్తుందని, ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి కే సీఆర్ విఫలమైయారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పిలుపుమేరకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం దశాబ్దిఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నందుకు నిరసనగా ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి స్థానిక ఇందిరాసెంటర్లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తమ్‌పద్మావతి మాట్లాడుతూ... కేసీఆర్ 9సంవత్సరాల పాలనలో ప్రజలకిచ్చిన కేజీ టూ పీజీ ఉచిత విద్య, ఫీజ్ రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, దళితులకు 3ఎకరాల భూమి, రుణమాఫీ, ముస్లీంలకు 12శాతం రిజర్వేషన్లు, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు, పోడుభూముల సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాల పంపిణీ వంటి ఎన్నో హామీలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో హామీలు నేరవేర్చని బీఆర్ఎస్ పార్టీని ఒడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్, కోతి సంపత్‌రెడ్డి, తేజావత్ రాజానాయక్, నాయకులు జక్కుల మల్లయ్య, మంజూనాయక్, గ ల్లా వెంకటేశ్వర్లు త్రిపురం అంజన్‌రెడ్డి, కుక్కడపు మహేష్, కందుల వినయ్, యల్లారెడ్డి, అప్పారావు, యూత్‌కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మరమ్మతుల పనులు పరిశీలించిన ఎంపిటిసి



**చింతలపాలెం, జూన్ 22 ( మనం న్యూస్):** చింతలపాలెం మండల కేంద్రంలోని శివగంగా ఎత్తిపోతల పథకం మరమ్మతు పనులను ఎంపీటీసీ సైదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చింతారెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు శివగంగా లిఫ్ట్ మరమ్మత్తు పనులను పరిశీలించడం జరిగిందని, ఒక కోటి 13 లక్షలతో మరమ్మత్తు పనులను పూర్తి చేస్తున్నామని, 95 శాతంకు పైగా మరమత్తు పనులు పూర్తి అయ్యాయని కేవలం ఐదు శాతం పనులు మాత్రమే ఉన్నాయని వాటిని కూడా వెంటనే పూర్తి చేసి జులై 15 లోపు రైతులకు సాగునీరు ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతిన్, లిఫ్ట్ చైర్మన్ యర్రం లక్ష్మారెడ్డి, నాయకులు రామ్ కోటి రెడ్డి, షేక్ మైబల్లి, శ్రీనివాసరావు, తన్నీరు కొండ, షేక్ ఖాజా, పేరుపంగు శ్రీను, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం..!

వాటర్ ట్యాంక్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ రామచంద్రనాయక్..!



**మిర్యాలగూడ జూన్ 22 (మనం న్యూస్) :** మారు మూల పల్లే నుంచి తండాలు,యూనివర్సిటీలు,చిరుద్యోగులు,సబ్బండ వర్గాలు పోరాటంతో పాటు ప్రాణం వదిలిన అమర వీరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిందని వారి త్యాగాలను నిత్యం స్మరించుకోవాలని నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ రామచంద్రనాయక్ అన్నారు.దశాబ్ది వేడుకలలో గురువారం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి,మౌనం పాటించారు.క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేసిన విలేజ్ లెవెల్ ఎంప్లాయిస్ అందరిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఉద్యమ నేతగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సాధన ఉద్యమం ఉదృతంగా సాగి రాష్ట్రంగా ఏర్పాటై అధికారం చేపట్టి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందజేస్తుంద్రన్నారు.రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏపిఎం కృష్ణమూర్తి,పంచాయతీ కార్యదర్శి రాము ,లైన్ మెన్ జానీ,ఉపాధ్యాయుడు సతీష్,చంద్రు నాయక్, నాగలక్ష్మి, బుజ్జి,సుజాత, మంగమ్మ ఫీల్ వరలక్ష్మి,జ్యోతి ఉన్నారు.

## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి



**నకిరేకల్, జూన్ 22,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ మెయిన్ సెంటర్ లో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాద ధనలక్ష్మి ,కౌన్సిలర్లు, ప్రభాకర్, లింగారెడ్డి, గాదె శివ, మాదసు రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కనగల్ మండలంలో అక్రమ రవాణాను అరికట్టాలి

–బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ



**నల్గొండ, జూన్ 22 (మనం న్యూస్ ):** నూతనంగా కనగల్ ఎస్సైగా బాధ్యత చేపట్టిన అంతిరెడ్డి సన్మానిచ్చి మాట్లాడుతు కనగల్ మండలంలో ప్రబుత్వ అనుమతి తో సాండ్ ట్యాక్సీ ఏర్పాట్ చేసి నడుపుతున్నప్పటికి కొంత మంది దళారులతో కుమక్కుఐ అక్రమ ఇసుక రవాణా సాగిస్తూ ప్రబుత్వ దానాని లూటీ చేస్తున్నారు అటువంటి వారిపై నిగా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్య తీసుకోగలరని డిమాండ్ చేశారు. గ్రామలలో కొంత మంది మద్యం మరియు గుట్కాలు బెల్ట్ షాపులను అదిక దరలకు అమ్ముతున్నారు గ్రామం లో బెల్ట్ షాపులద్వారా మద్యం ఎప్పుడు అంటే అప్పుడు మద్యం ఏరులై పరుతుండటం వలన యువత మద్యానికి బానిసలై తప్పుదోవ పడుతూ మద్యం మత్తులో అల్లర్లు సృష్టిస్తు అరాచకాలకి పాల్పడుతున్నారు.మరియు పెద్దలైతే అదిక దరలకి అమ్ముతున్న మద్యానికి బానిసలై ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యల బారినపడి తమ కుటుంబాలని సర్వం కోల్పోయి చనిపోతున్నారు కావున బావితరాలకి యువత ఆదర్శంగా నిలవాలంటే గ్రామం లోని బెల్ట్ షాపులను మరియు గుట్కాల ను అమ్మకుండా అరికట్టి అమ్మినవారి పై చట్ట పరమైన చర్య తీసుకొని యువతను తప్పు దారిన పట్టకుండా కాపాడాలని మనవి.

## పోచంపల్లి కో–ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాలసీ బీమా అందచేత



**భూదాన్ పోచంపల్లి,జూన్22(మనం న్యూస్):–** పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారుడైన కందుకూరి మల్లేష్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది ఇండియా ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో బ్యాంక్ అందిస్తున్న గ్రూప్ జనతా పర్సనల్ ఆక్సిడెంట్ పాలసీ బీమా మొత్తం లక్ష రూపాయలు వారి వారసులైన కందుకూరి లతకు బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం అందించడం జరిగింది, ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో శ్రీధర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంక్ అందిస్తున్న పీఎం జె జె బి వై, పిఎం స్ బి వై, జిజెపిఏ పాలసీలను కాదదారులందరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన రాపోలు వేణు, బిట్టు భాస్కర్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



**మోత్కూరు, జూన్ 22 (మనం న్యూస్) :** మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గురువారం ఇంటింటికి బి.జె.పి కార్యక్రమంలో ఈ 9 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకాలను బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా మోత్కూర్ బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు బయ్యని రాజు కలసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరాఠీ అంజయ్య నాయకులు చిన్నారావు వినోద్ వెంకన్న కృష్ణ సోమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## ...దేవరకొండ పట్టణంలో అమర వీరుల సంస్మరణ సమరస్థూపం ఏర్పాటు



**చింతపల్లి జూన్ 22(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కొరకు ఆత్మబలిదనాలు చేసిన అమర వీరుల ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరకొండలో అమరవీరుల స్థూగురువారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమరవీరుల కోసం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరిగిందనిఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి ఆమోఘమన్నారు. ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి కేవలం తెలంగాణలో జరిగిందని సీఎం కేసీఆర్ అగ్రగామిగా నిలచారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంపీపీలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగల ప్రతాఫ్ రెడ్డి, జడ్పీటీసీలు కేతావత్ బాలు, మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్పో ర్ట్స్ ఆసిసీయేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ వైస్ ఛైర్మన్ రహత్ అలీ, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు నేనావత్ శ్రీను, కమిషనర్ వెంకటయ్య, ఎంపీడీవో శర్మ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచుల, ఎంపీటీసీలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలి

**వలిగొండ, జూన్ 22 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షానికి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరి గోడ కూలిపోయింది. సమయానికి అక్కడ విద్యార్థులు, గ్రామస్థులు ఎవ్వరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అబివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. అరూర్ గ్రామ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గోడలు శిథిలావస్థకు చేరి చాలా రోజులు అవుతుందని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ గోడ కూలిపోవడం వలన పాఠశాలల్లో కుక్కలు, పందులు అలాగే విష సర్పాలు వచ్చే అవకాశం ఉందని ఇలాంటి పరిస్థితిలో మేము ఎలా చదువుకోగలము అని ఆవేదన వ్యక్తం చేశారు.



అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కూలిన గోడ స్థానంలో వెంటనే గోడ నిర్మించి పాఠశాలల్లో కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు, గ్రామస్థులు కోరుతున్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**ఆత్మకూరు(ఎం ), జూన్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల ప్రజా పరిషత్ ఆత్మకూరులో తెలంగాణ అమరవీరుల సర్వసభ్య సమావేశం తండ మంగమ్మ శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వారి ప్రాణాలు అర్పించారని, అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, ఎంపీటీసీలు పల్లెల సత్యనారాయణ, యాస కవిత ఇంద్రారెడ్డి, బండ హంసమ్మ నరసింహ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ యూసఫ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండారు యాదగిరి, తాసిల్దార్ ఎం జయమ్మ, మండలంలోని వివిధ శాఖల మండల అధికారులు తెలంగాణ అమరవీరుల త్యాగాలు, బలిదానాల గురించి మాట్లాడారు. అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.




ఈ సమావేశంలో అమరుల సంస్మరణ కోసం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది మరియు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను పరామార్శించిన కొండేటి మల్లయ్య



**కేతేపల్లి,జూన్ 22,(మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావుతో కలిసి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను పరమార్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,నకిరేకల్ నియోజకర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలికేట్ సుంకరబోయిన నరసింహ యాదవ్, జటంగి వెంకటనర్సయ్య, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాస్ కర్ణాకర్ రెడ్డి, బొప్పి యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, యూత్ నాయకులు, పావిరాల సైదులు మాచర్ల శ్రీను, మన్నెం జలందర్, కొప్పు వెంకన్న ,శాసగోని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల ఆశయసాధన కోసం కృషి చేయాలి: కుర్మేడ్ సర్పంచి రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్

### .....కుర్మేడ్ గ్రామంలో ఘనంగా దశాబ్ధి ఉత్సవాలు



**చింతపల్లి జూన్ 22(మనం న్యూస్):** అమర వీరుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుర్మేడ్ గ్రామ సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో తెలంగాణ సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం సర్పంచి రుద్రమాదేవీనరేంద్ర ప్రసాద్ అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ......తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది యువకుల ఆత్మబలి దానాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వంశీ, వార్డు సభ్యులు కె.రాములు, పి.ఆయోధ్య,సీహెచ్. పార్వతమ్మ, కో-ఆప్షన్ సభ్యులు పి.లక్ష్మయ్య, బజారు, బుర్రి వెంకటయ్య, చాంద్ పాష, గౌస్‌పాష, కుర్మేటి రామకృష్ణ, అభిలాష్, పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన ఆత్మకూరు గ్రామ పంచాయతీ

**ఆత్మకూరు (ఎం), జూన్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమరుల సంస్మరణ సందర్భంగా ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అమరవీరుల స్థూపం మరియు అమరవీరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మల నర్సి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, సిబ్బంది బాల్ రాజు, లక్ష్మయ్య, శ్రీను, హరిబాబు, చారి, తదితరులు పాల్గొన్నారు.



# అసలే వర్షాకాలం... విద్యుత్ తీగలను పట్టించుకోరూ...

**మాడుగులపల్లి, జూన్ 22 ( మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలం ఇందుగుల మలపరాజు గూడెం గ్రామంలో సాగు చేసే వ్యవసాయ పంట పొలాల్లో విద్యుత్ తీగలు మనిషికి తలిగే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన గుర్రం ప్రభాకర్ రెడ్డి రైతు, మాట్లాడుతూ పంట పొలంలో విద్యుత్ తీగలు మనిషికి తగిలే ఉండి వ్యవసాయ పనులకు ఆటంకంగా మారిందని మరియు రెండు సంవత్సరాల పైగా విలపిస్తూనే ఉన్నాం అంతేకాకుండా గత రెండు మూడు రోజుల క్రితం లూజు లైన్ కింద ట్రాన్స్ఫార్మర్ కొట్టుకొని ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిందని మీరు ఓవర్ లోడ్ వాడుతున్నారని అందుకే కాలిపోయింది అన్నారు. మరలా మా తోటి పది డీడీలు కట్టించుకున్నారు, అయినా కూడా ఈ పంట పొలాల్లో ఉన్నటువంటి



లూజు లైన్ ని బిగించడానికి విద్యుత్ ఏఈ లైన్మెన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వపరంగా ఆదుకుంటాం: ఎమ్మెల్యే

**..గాలి, వర్ష బీభత్సానికి గురైన బాధితులను పరామర్శ ..బాధితులకు ఆర్థిక సహాయం.**

**మునుగోడు ,జూన్ 22 (మనం న్యూస్) :** ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటాం అని మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కొంపల్లీ గ్రామాన్ని సందర్శించి బుదవారం గాలి, వర్ష బీభత్సానికి గురైనటువంటి బాధితులను పరామర్శించి ఓదార్చి తన వంతు సహాయంగా సహాయం చేసి ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినరు. గాలి వర్ష బీభత్సానికి గురి అయిన దాసరి శ్రీశైలం కోళ్ల ఫారం షెడ్డు కు 50 వేల రూపాయలు, గోలి అనిల్ కు 10000 రూపాయలు, మక్కెన ముక్తేశ్వరరావుకు ఇంటి నిర్మాణానికి అవసరమైన రేకులు ఇప్పించినారు. వీరికి వ్యక్తిగత సహాయంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని కూడా అందిస్తామని వ్యక్తిగత సహాయం చేసినారు.ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, గ్రామ శాఖ అద్యక్షుడు బోయపార్తి సురేందర్, బిఆర్ఎస్ నాయకులు దోకురి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం

పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి

**బీబీనగర్: జూన్22, (మనం న్యూస్) :** మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ఇంటింటి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలుతో పాటు విద్య, వైద్య రంగాల్లో తీసుకువచ్చిన పలు పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి, కరపత్రాలను డోర్ ట డోర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో దశాబ్ది ఉత్సవాలు

**నల్లగొండ టౌన్, జూన్ 22( మనం న్యూస్ ):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నల్లగొండలో పదవ రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుల్తానా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.అక్కెనపల్లి మీనయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం 9 గంటలకు జాతీయజెండాను ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి అమరవీరుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. తరువాత పది రోజులలో కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకేతర బృందము, విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన మద్దెలమ్మ దేవి బోనాల కమిటీ

:– అధ్యక్షునిగా అడెపు అరవింద్

:–ప్రధాన కార్యదర్శిగా కర్నాటి గణేష్





**భూదాన్ పోచంపల్లి,జూన్22(మనం న్యూస్):**వచ్చేనెల 9న నిర్వహించబోయే శ్రీమద్దెలమ్మ బోనాల ఉత్సవ కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది, గౌరవ అధ్యక్షుడిగా సూరపల్లి రాము, అధ్యక్షులుగా ఆడేపు అరవిందు, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి గణేష్, కార్యవర్గ సభ్యులుగా వేముల నరేష్, సీత రాజేందర్, గంజి నరేందర్, అంబటి సాయి, జగదీష్ పాలాది సాయి సుధాకర్ నవీన్ ఉదయ్ తదితరులు ఎన్నుకోబడింది, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రుద్ర చెన్నకేశవరులు, కడవేరు చంద్రశేఖర్, ఇంజమురి యాదగిరి, అడేపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మదనాచారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎంపీపీ



**మోత్కూర్, జూన్ 22(మనం న్యూస్) :** మోత్కూర్ మండలం దాచారం గ్రామానికి చెందిన గుంటోజు మదనాచారి ఇటీవల మృతి వారి కుటుంబానికి గురువారం ఎంపిపి రచ్చ కల్పన లక్ష్మి నరసింహరెడ్డి, మానవతా దృక్పథం తో యొక్క కుటుంబ జీవన నిమిత్తం 7 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు మధన చారి పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు అండగా నిలిచిన ఎంపిపి రచ్చ. కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డం రజిత రాజిరెడ్డి ,ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మల్లయ్య ,సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల .వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసి సూరారం. యాదగిరి,జినుకల.మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల .లింగయ్య, బోయిన చిన్న కొమురయ్య, పాముసుగుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, జూన్ 22(మనం న్యూస్) :** ఈనెల 25న కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో భాగం రంగయ్య మెమోరియల్ పాలి క్లినిక్ నందు ఖమ్మం మమత జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రెసిడెంట్ భాగం కిషన్ రావు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. వైద్య శిబిరంలో గుండె జబ్బులు, మెదడు, వెన్నుముక, నరాల వ్యాధులు, కిడ్నీ, మోకాళ్ళ మార్పిడి, కీలు మార్పిడి, సాధారణ వైద్య విభాగం, శస్త్ర చికిత్స విభాగాలలో అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. నేటి పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించలేక పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. పేదలకు అండగా నిలిచి వారిని రోగాల బారి నుండి కాపాడాలనే సదుద్దేశంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని పల్లెల్లో పేదల ముంగిటకే తీసుకొచ్చి నట్లు తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.